విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 14, సెప్టెంబర్ 2025

మూడ్రోజులుగా స్తంభించిన బస్సుల రాకపోకలు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: కోవెలకుంట్ల తాడపత్రి మధ్య ఆర్టీసీ బస్సుల రాకపోకలు స్తంభించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈనెల 11వ తేదీన కురిసిన భారీ వర్షానికి సంజామల సమీపంలోని పాలేరు వాగుపై వరద పోటెత్తడంతో ఆర్టీసీ అధికారులు బస్సులను నిలిపివేశారు. దీంతో ప్రయాణికులు ప్రజలు మూడు రోజులుగా తీవ్రఇక్కట్లు పడుతున్నారు. కోవెలకుంట్ల ఆర్టీసీ డిపో అధికారులు కోవెలకుంట్ల నుండి తాడిపత్రికి సంజామల, తిమ్మనాయుని పేట, చింతలాయపల్లి మీదుగా బస్సుల సౌకర్యాన్ని కల్పించారు. కోవెలకుంట నుండి తాడపత్రి మధ్య గంటకు ఒక బస్సును ఏర్పాటు చేశారు. భారీ వర్షం కారణంగా మూడు రోజులుగా బస్సుల రాకపోకలు నిలిచిపోవడంతో ప్రైవేట్ ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తూ ఇబ్బంది పడుతున్నారు. పాలేరు వాగు పై వరద ఉధృతి తగ్గకపోవడంతో రాకపోకలు కష్టంగా మారాయి. మరో రూట్ అయినా ముదిగేడు, రెడ్డిపల్లె మీదుగా బస్సులు రాకపోకలు సాగించాలన్న ముదిగేడు వద్ద కూడా వాగు అడ్డంకిగా మారింది. పాలేరు వాగు పై ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలతో పాటు మరోవైపు ప్రతిరోజు మోస్తారు వర్షాలు పడుతుండడం కూడా వరద ఉధృతి తగ్గడం లేదు. నంద్యాల, ఆళ్లగడ్డ తదితర ప్రాంతాలకు తాడపత్రి నుండి వెళ్లే ప్రజలు బనగానపల్లె మీదుగా రాకపోకలు సాగిస్తున్నారు.

ఉద్యోగాలు నిల్.. హామీలు హుళక్కే

విశాలాంధ్ర - నందికొట్కూరు : రాష్ట్రంలో నిరుద్యోగుల సమస్యల పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం విఫల్యం చెందిందని ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొంగర శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి నాగరాముడులు విమర్శించారు. శనివారం నాడు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో నిరుద్యోగుల ఆవేదన సదస్సుకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొంగర శ్రీనివా సులు, జిల్లా కార్యదర్శి నాగరాములు పాల్గొని మాట్లాడుతూ 2024 ఎన్నికలకు ముందు ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు వైసీపీ ప్రభుత్వం నిరుద్యోగులను పూర్తిస్థాయిలో మోసం చేసిందని కూటం ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2లక్షల 30వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వెంటనే వాటిని భర్తీ చేస్తామని చెప్పడమే 40సంవత్సరాల రాజకీయ అనుభవం ఉన్న నేను రాష్ట్రంలో సంపద సృష్టించి 20లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని, హామీ ఇవ్వడమే కాకుండా నిరుద్యోగ భృతి నెలకు రూ. 3వేలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టి 15నెలలు గడుస్తున్నా ఎలాంటి ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వకుండా సూపర్ సిక్స్ సూపర్ హిట్ పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని వారు విమర్శించారు. అధికారం చేపట్టిన తర్వాత పోలవరం అమరావతి తప్ప నిరుద్యోగుల గురించి పట్టిం చుకోవడంలేదని వారి మండిపడ్డారు. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులను ఒక్క తాటిపైకి తెచ్చి ఉపాధి, ఉద్యోగాల సాధన కోసం ఉద్యమాల కొనసాగించడానికి సెప్టెంబర్ 17వ తేదీన విజయవాడ నగరంలో నిరుద్యోగుల ఆవేదన సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఈ సదస్సుకు నంద్యాల జిల్లా నుండి అధిక సంఖ్యలో నిరుద్యోగులు, యువతి యువకులు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి.రఘురామ్మూర్తి పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, ఏఐవైఎఫ్ నాయకులు శేసన్న, పి.రమేష్, విల్సన్, తదితరులు పాల్గొన్నారు.

పంటలకు ఊపిరి పోసిన వర్షాలు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండల వ్యాప్తంగా ఇటీవల కురుస్తున్న వర్షాలు పంటలకు ఊపిరి పోశాయి. వర్షాధారంగా సాగుచేసిన కంది, ఆముదం,మినుము, మొక్కజొన్న, మిరప తదితర పంటలు వర్షాల రాకతో కళకళలాడుతున్నాయి. ఆగస్టు ప్రారంభంలో కురిసిన భారీ వర్షాలతో మండలంలోని ఆయా గ్రామాల రైతులు వర్షాధరంగా పలు పంటలను సాగు చేశారు. ఆతర్వాత వర్షాలు లేకపోవడంతో పంటల పరిస్థితి అగమ్య గోచరంగా మారుతున్న దశలో ఈనెల 11వ తేదీన కురిసిన భారీ వర్షంతో కురవడంతో పంటలు ఊపిరి పోసుకున్నాయి. మండల వ్యాప్తంగా భూగర్భ జలాలు భారీగా పెరగడంతో ఇప్పటికే బోరు బావులు కింద వరి, మిరప, మొక్కజొన్న పంటలను కూడా సాగు చేశారు.మండల పరిధిలోని వంకలు వాగులు పొంగి ప్రవహించడంతోపాటు, చెరువులు జలకలతో ఉట్టిపడుతున్నాయి. గత మూడు సంవత్సరాలుగా సరైన వర్షాలు లేకపోవడంతో రైతన్నలు పంటల సాగులో ముందుకెళ్ల లేక పోయారు. గతేడాది చాలా గ్రామాల పరిధిలో భూగర్భ జలాలు అడుగంటి వ్యవసాయ బోర్లు పనిచేయకపోవడంతో వరి పంటను మధ్యలోనే వదిలేసి రైతన్నలు నష్టపోయారు. వచ్చేనెల ప్రారంభంలో రబి పంటగా పప్పు సెనగను సాగు చేసేందుకు రైతులు పొలాలను సిద్ధం చేసుకుంటున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలతో రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లుల మంజూరులో జాప్యమెందుకు..?

విశాలాంధ్ర - చాగలమర్రి : ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లుల మంజూరులో తీవ్ర జాప్యం జరుగుతోందని, నిర్ణీత గడువు లోపల మంజూరు చేయుటకు తగు చర్యలు తీసుకోవాలని ఎస్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం చాగలమర్రి ఎస్‌టియు ప్రాంతీయ కార్యాలయంలో మండల శాఖ అధ్యక్షులు మస్తాన్ భాష, అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లులు సంవత్సరాల తరబడి ఈ.హెచ్.ఎస్ లాగిన్ లో పెండింగ్లో ఉన్నాయని, ప్యాకేజీ పేరుతో వైద్య చికిత్సకు అయిన ఖర్చులో తక్కువ మొత్తాన్ని మంజూరు చేస్తున్నారని వెంటనే ప్యాకేజీ రేట్లు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతర్ జిల్లా బదిలీలలో స్పౌజ్ క్యాటగిరీ కింద దరఖాస్తు చేసుకున్న వారందరికీ బదిలీకి అవకాశం కల్పించాలని కోరారు. రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీ పి శివశంకర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బోధనేతర భారం తగ్గించకపోతే బహిష్కరణకు పిలుపునిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆర్థిక బకాయిల చెల్లింపుకు వెంటనే రోడ్ మ్యాప్ ప్రకటించాలని కోరారు. అలాగే 12వ పిఆర్సి కమిటీని ఏర్పాటు చేయాలని, మధ్యంతర మృతి మంజూరు చేయాలని, సి.పి.ఎస్ రద్దు, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు మెమో 57 మేరకు పాత పెన్షన్ అమలు చేయాలని, 2008, 1998 డిఎస్సి ఎంటిఎస్ ఉపాధ్యాయులకు 62సంవత్సరాల పదవీ విరమణ వయస్సు, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్ బాషా జిల్లా కార్యదర్శి ఉస్మాన్,సీనియర్ నాయకులు నారాయణరెడ్డి, అంబటి రాజశేఖర్ రెడ్డి, పి.నరసింహులు ఎస్‌టీయూ కార్యకర్తలు గురుచంద్రుడు, పాల్గొన్నారు.

మంత్రి ఆగ్రహంతో పాత విద్యుత్ స్తంభాలు తొలగింపు

విశాలాంధ్ర - బనగానపల్లె: మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆగ్రహంతో పట్టణంలో గల పాత విద్యుత్ స్తంభాలు తొలగింపు ప్రక్రియ వేగవంతం అయ్యింది. శుక్రవారం నాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశం నందు పట్టణ విద్యుత్ ఏఈ శ్రీనివాసులను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పట్టణంలో జరుగుతున్న పాత విద్యుత్ స్తంభాలు తొలగింపు నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు గురించి అడిగి తెలుసుకున్నారు. మొత్తం పట్టణం లో 250 విద్యుత్ స్తంభాలు ఉండగా 75 నూతన స్తంభాలు ఏర్పాటు చేసినట్లు ఏఈ శ్రీనివాసులు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి వివరణ ఇచ్చారు. దీంతో మంత్రి గత మండల సర్వసభ్య సమావేశానికి నేటి సమావేశానికి విద్యుత్ స్తంభాల మార్పు పురోగతి లేకపోవడంతో పట్టణ విద్యుత్ ఏఈ శ్రీనివాసులు పైన ఆగ్రహం వ్యక్తం చేశారు. మరల జరిగే మండల సర్వసభ్య సమావేశానికి పనులు పూర్తి కాకపోతే తీవ్ర చర్యలు ఉంటాయన్నారు. దీంతో పట్టణంలో నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు ప్రక్రియ వేగవంతం అయ్యింది. ఈ మేరకు శనివారం నాడు మారుతి షాప్ వీధిలో గల విద్యుత్ స్తంభాలు తొల గించి నూతన విద్యుత్ స్తంభాలను ట్రాక్టర్ మిషన్ ,క్రేన్ యంత్రం ద్వారా ఏర్పాటు చేస్తున్నారు. కొన్ని సంవత్సరాల నుంచి ఉన్న పాత విద్యుత్ స్తంభాలు వల్ల ఎప్పుడు ప్రమాదం సంభవిస్తాదని పట్టణ ప్రజలు ఆందోళన చెందేవారు. నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు చర్యలు చేపట్టిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి నిర్ణయం పట్ల పట్టణ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

జైన్ పరిశ్రమను ముట్టడిస్తాం

- సీఎం ఇచ్చిన హామీ అమలు చేయాలి
- పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన హామీ ఎక్కడ
- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.రమేష్ బాబు

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : 2017 సంవత్సరంలో జైన్ పరిశ్రమను ప్రారంభించి 75 శాతం స్థానిక నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని సాక్షాత్తు పరిశ్రమ ప్రారంభత్సవంలో ఆనాటి ముఖ్యమంత్రి నేటి సీఎం నారా చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారని ఆ హామీని అమలు చేయకుండా ఉపాధి కల్పించకుండా నిరుద్యోగులను మోసం చేస్తున్నారని, తక్షణమే జైన్ పరిశ్రమ ప్రారంభించి ఉద్యోగాలు కల్పించాలని లేనిపక్షంలో జైన్ పరిశ్రమ ముట్టడిస్తామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.రమేష్ బాబు హెచ్చరించారు. శనివారం మండలంలోని తంగడంచ గ్రామంలో గ్రామ శాఖ నాయకులతో కలిసి వారు మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూపాడు బంగ్లా మండలంతో పాటు నందికొట్కూరు నియోజకవర్గ యువతకు ఉపాధి కల్పించడానికి తంగడంచ ఫారం కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను తక్కువ ధరకు జైన్ పరిశ్రమకు కేటాయించి ప్రారంభించారనివారన్నారు. స్థానిక యువకులకు 75శాతం ఉపాధి కల్పించే బాధ్యత నేను తీసుకుంటాను అని సాక్షాత్తు ముఖ్యమంత్రి ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు హామీ ఇచ్చారని అయితే ఏడు సంవత్సరాలు గడిచిన ఆ హామీ అమలు కాలేదని వారు తెలిపారు.గతంలో వైసిపి ప్రభుత్వంఈ పరిశ్రమ పట్ల పట్టించుకోలేదని గత ప్రభుత్వ తప్పిదాలను ఈ ప్రభుత్వం చేయకూడదని, ప్రతి పక్షంలో ఉండగా సాక్షాత్తు సీఎం చంద్రబాబు నాయుడు యువగలం పాదయాత్ర లో మంత్రి నారా లోకేష్ జైన్ పరిశ్రమను పరిశీలించి తక్షణమే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ఎలాంటి స్పందన లేదని కాలయాపన చేస్తున్నారని కోట్ల రూపాయల విలువైన 1600ఎకరాల ప్రభుత్వ భూములను విచ్చిన్నం చేసి జైన్ పరిశ్రమకు, ఏపీఐఐసి, మెగాసిడ్ పార్కుకు కేటాయించారని అభివృద్ధి కావాల్సిన భూములు అడవిని తలపిస్తూ ఉన్నాయని ఈ ప్రాంత నిరుద్యోగుల పాలిట శాపంగా మారాయన్నారు. ఈ భూములను నమ్ముకుని దాదాపు పది గ్రామాల ప్రజలు వాటిపై జీవనం కొనసాగిస్తున్నారన్నారు. ఎస్ఎస్సీ తరహాలో అభివృద్ధి చేయాలన్నారు. జైన్ పరిశ్రమలో పట్టుమని పదిమందికి కూడా ఉపాధి కల్పించలేని పరిస్థితి ఉందని,ఎపిఐఐసీ భూములను ప్రజలకు సమాచారం ఇవ్వని కెమికల్ ఫ్యాక్టరీకి అనుమతులు ఇచ్చి భూములను ధారధాతం చేస్తున్నారని వారు విమర్శించారు. మండల సమగ్ర అభివృద్ధికి జైన్ పరిశ్రమ ప్రారంభించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకై రాబోయే మాసంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు సలీం, నాగరాజు,వలి, చెంచన్న,రాజు, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - మిడుతూరు : ప్రతి ఒక్కరు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కడుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వోమకేష్ అన్నారు. శనివారం స్థానిక సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు మన చుట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కీటక జనిత వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వ్యాధులు ప్రబలకుండా దోమలను నివారించాలన్నారు. దోమలకు ఆవాసంగా ఉండే నీటి నిల్వలు పరిసర ప్రాంతాల్లో ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కలుషితనీరు తాగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. వేడివేడి ఆహారం తీసుకోవడం వలన వ్యాధులు దరిచేరావన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి రవికుమార్, సిహెచ్ఓ సురేష్ బాబు, హెల్త్ సూపర్వైజర్ ఏసేపు, ఏఎన్ఎం సునీత, ఆశా, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీనాథ్ రెడ్డి అన్నారు. పట్టణంలోని కె.వి సుబ్బారెడ్డి జూనియర్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలు ప్రిన్సిపాల్ శ్రీనాథ్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. కళాశాల డైరెక్టర్ మల్లేశ్వర రెడ్డి మాట్లాడుతూ సమాజంలో విద్యార్థి దశ నుంచి నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. కె.వి సుబ్బారెడ్డి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భూమా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇంటర్ విద్య దశ నుంచి పోటీ పరీక్షలకు ఎలా ప్రీపేర్ అవ్వాలి అన్న వాటి గురించి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు ఓబన్న, బాలకృష్ణారెడ్డి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ప్రతిభా పురస్కార అవార్డుకు పీఈటీ పుల్లయ్య ఎంపిక

విశాలాంధ్ర - ఆత్మకూర్ టౌన్: ఆత్మకూరు గ్రామానికి చెందిన ప్రవేట్ పీఈటీ పుల్లయ్య వివిధ క్రీడా సామాజిక సేవలు అందించడంతో పీఈటీ పుల్లయ్యను గుర్తించి అంతర్జాతీయ మదర్ సర్వీస్ సొసైటీ సంస్థ వ్యవస్థాపకుడు ప్రవేట్ పీఈటీ పుల్లయ్యకు క్రీడా రంగా సేవకుడిగా ప్రతిభా పురస్కర అవార్డుకు ఎంపిక చేసినట్లు మదర్ సర్వీస్ సొసైటీ సంస్థ వ్యవస్థాపకుడు మల్లాది ప్రసాద్ శనివారం ప్రకటనలో తెలిపారు.

కుందూ నదిలో దూకి వృద్ధురాలు గల్లంతు

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : మండలంలోని రూపనగుడి గ్రామం దగ్గర ఉన్న కుందూ నదిలో శనివారం నాడు ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన పూల పకుర్ బి (80) అనే మహిళ అలియాస్, (పూల భూమ్మ) కుందునదిలో దూకినట్లు స్థానికులు గగ్గర తిక్కయ్య అంబటి రమణయ్య తెలిపిన సమాచారం మేరకు తాసిల్దార్ ప్రసాద్ బాబు, గ్రామ తలారులు, వీఆర్వోలతో అక్కడికి వెళ్లి పరిశీలించారు. మృతదేహం కోసం ఆరా తీస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆమెకు ఒక కూతురు, కుమారుడు, అయితే కుమారుడు గతంలో మరణించట్లు తెలిపారు. మన వాళ్ళ దగ్గర ఉంటూ జీవనం కొనసాగించేది...ఆమె మృతదేహం కోసం కుందూనది వెంట గాలిస్తున్నారు.

నీట్ ర్యాంకర్‌లకు అభినందన సభ

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల ఎస్‌డీఆర్ ఆకాంక్ష జూనియర్ కళాశాలలో ఐఐటి, నీట్ ర్యాంకర్లకు శనివారం అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కొండా రెడ్డి విద్యార్థులను అభినందించారు. మేనేజ్మెంట్ అందించిన ప్రోత్సాహం, ఉత్తమమైన వాతావరణం వల్ల విద్యార్థులు దేశంలోని ప్రముఖ విద్యాసంస్థల్లో సీట్లు సాధించారు. మొత్తముగా 22 మంది విద్యార్థులు మెడికల్ విభాగములో 7 మంది విద్యార్థులు ఐఐటి, నీట్ విభాగములో సీట్లు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ మా పిల్లలు ఇంతటి అద్భుతమైన ఫలితాలు సాధించడం చాల గర్వముగా ఉన్నదని తెలిపారు. కళాశాల చైర్మన్ కొండారెడ్డి మాట్లాడుతూ ఎస్‌డీఆర్ ఆకాంక్ష జూనియర్ కళాశాల స్థానిక విద్యార్థులకు ఉత్తమమైన వాతావరణం, నాణ్యమైన బోధన అందించడం మా ధ్యేయమన్నారు. అదే కారణంగా మెడికల్, నీట్, ఐఐటిల్లో అడుగుపెడుతున్నారని, భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించాలని ఆశిస్తున్నామన్నారు. విద్యార్థులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తూ మా చైర్మన్ సహకారం, మేనేజ్మెంట్ ఇచ్చిన ప్రోత్సాహం వల్ల మేము ఈ విజయాలు సాధించగలిగామన్నారు.

ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వ ప్రాధాన్యత : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - చాగలమర్రి : ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఆళ్ళగడ ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో రూ.1.93 కోట్లతో ప్రాథమిక ఆరోగ ఆరోగ్య కేంద్ర నిర్మాణానికి కార్యక్రమానికి ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ శనివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకు టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాల అభ్యున్నతి సాగుతుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో కుంటుబడ్డ పనులన్నీ నేడు కూటమి ప్రభుత్వంలో శరవేగంగా సాగుతున్నాయి అన్నారు. చాగలమర్రి,ఆళ్ళగడ్డలో రూ1.06 కోట్లతో ఎంఆర్‌సి భవనాలకు,అలాగేరూ 53 లక్షలతో బిపి హెచ్‌యు ఆసుపత్రి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ విజయకుమార్, ఎంపీడీవో రాజేంద్ర ప్రసాద్, వైద్యులు సుల్తానా,ఏఈ రమణయ్య, టిడిపి మండల కన్వీనర్ నరసింహారెడ్డి,సింగల్ విండో అధ్యక్షులు హుస్సేన్ రెడ్డి,పాల డైరీ చైర్మను రమణారెడ్డి,నాయకులు అన్సర్ భాష,సల్లా నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

చదరంగంతో మెదడుకు పదును

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఆంధ్ర చెస్ సంఘం ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా సంఘం నిర్వహణలో శనివారం నంద్యాలలో రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో నంద్యాల జిల్లా సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి నిర్వహణలో ముని నాగలక్ష్మి స్మారక రాష్ట్రస్థాయి రాపిడ్, బ్లిట్జ్ టోర్నమెంట్, ముని నాగలక్ష్మి సోదరుడు రాజేష్ సౌజన్యంతో ఘనంగా ప్రారంభమైంది. నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ జి.రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ చదరంగం మెదడుకు పదును పెడుతుందని,ఈ క్రీడ వలన బాలలలో మానసిక వికాసం కలుగుతుందని, ఏకాగ్రత పెరుగుతుందన్నారు. డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ రెండు రోజుల పాటు రాష్ట్ర స్థాయిలో రాపిడ్, బ్లిట్జ్ చెస్ ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహిస్తున్నామని, ఇందులో విజేతలుగా నిలిచిన వారు రాష్ట్ర సంఘం తరపున జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.ఈ పోటీలలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి క్రీడాకారులు పాల్గొంటున్నారని తెలిపారు. ఆంధ్ర చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి,నంద్యాల జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి, టోర్నమెంట్ నిర్వాహకులు రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం ముగింపు ఉత్సవంలో విజేతలకు పతకాలు, ట్రోఫీలు బేతంచెర్ల పాలిటెక్నిక్ కళాశాల ఓఎస్డి రాజేష్ సౌజన్యంతో బహూకరించడం జరుగుతుందని తెలిపారు.

విద్యార్థులు క్రీడల్లోను రాణించాలి

విశాలాంధ్ర-అవుకు : ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ అన్నారు. నంద్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని మదర్ మోడల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ క్రీడా మైదానంలో ఇంటర్ జోనల్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ 2025 పోటీలను శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన బీసీ ఇందిరమ్మ పోటీలను ప్రారంభించారు. ముందుగా పాఠశాల వద్దకు చేరుకున్న బీసీ ఇందిరమ్మకు కరస్పాండెంట్ ముచ్చలపురి శ్రీనివాసులు, డైరెక్టర్ రామ సుబ్బమ్మ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం ఘన స్వాగతం పలికారు. పోటీలను ప్రారంభించిన అనంతరం బీసీ ఇందిరమ్మ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు విద్యతోపాటు క్రీడలను రాణించాలని అన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బాక్సింగ్ పోటీలలో జిల్లాలోని డోను, ఆత్మకూరు, నంద్యాల, ప్రాంత విద్యార్థులే కాకుండా తెలంగాణ రాష్ట్రం కరీంనగర్, శ్రీకాకుళం,విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలకు చెందిన విద్యార్థులు 170మంది పాల్గొన్నారు అని నిర్వహకులు ఫయాజ్ భాషా తెలిపారు. మదర్ మోడల్ పాఠశాలకు చెందిన 70మంది విద్యార్థులు పాల్గొనడం విశేషం అని అన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రెడ్డి, ఎంపీఎన్ రాజు,నంద్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మహబూబ్ బాషా, నంద్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ లీగల్ అడ్వైజర్ అలీ హుస్సేన్, పాఠశాల ఉపాధ్యాయ బృందం,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా హిందీ దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల పట్టణం నబినగర్ లోని రాయల్ పబ్లిక్ స్కూల్లో ఘనంగా హిందీ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఇషాక్ వలి, పాఠశాల డైరెక్టర్ యాకూబ్ ముఖ్య అతిథిగా హిందీ ఉపాధ్యాయురాలు శ్రీదేవి పాల్గొన్నారు. పాఠశాల డైరెక్టర్ యాకుబ్ మాట్లాడుతూ హిందీ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. హిందీ నేర్చుకోవడం వలన మన భారతదేశ సంస్కృతి గురించి అర్థం చేసుకొవచ్చున్నారు. పాఠశాల కరెస్పాండెంట్ ఇషాక్ వలి మాట్లాడుతూ హిందీ భాష కేవలం మార్కుల కోసం కాకుండా హిందీ నేర్చుకోవడం వలన ఉద్యోగ, వ్యాపార రంగంలో భారతదేశంలో ఎక్కడైనా మనము జీవించవచ్చున్నారు. ముఖ్య అతిథి శ్రీదేవి మాట్లాడుతూ హిందీ భాష మన దేశ సంస్కృతి సభ్యతకు చిహ్నంగా భావించడం జరిగిందని, సెప్టెంబర్ 14న జాతీయ భాషగా గుర్తించడం జరిగిందన్నారు.అనంతరం విద్యార్థులకు పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హిందీ ఉపాధ్యాయులు హుస్సేన్ భాష, చాందిని, రిజ్వానా రషీదా సుమతి పాల్గొన్నారు.

తపాలా సేవలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : తపాలా సేవలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నంద్యాల జిల్లా పోస్టల్ సూపరిండెంట్ అప్పలస్వామి అన్నారు. పట్టణంలోని పోస్ట్ ఆఫీస్‌లో పోస్టల్ ఇన్స్పెక్టర్ రామనాథ్ ఆధ్వర్యంలో పోస్టల్ ఉద్యోగులతో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా పోస్టల్ సూపరిండెంట్ అప్పలస్వామి మాట్లాడుతూ ప్రతి బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ నందు సేవింగ్ అకౌంట్లు,గ్రామీణ తపాలా జీవిత బీమా అలాగే పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్ ను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలో ఉద్యోగులకు వివరించారు. నంద్యాల ఐపిపిబి సీనియర్ మేనేజర్ శ్రీనివాసులు ఆన్లైన్ అకౌంటు ప్రజలకు ఎలా ఉపయోగపడు తుందో వివరించారు. గత సంవత్సరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు బహుమతులు అందజేశారు. మహినూరు, సునీత, గీత, చైతన్య, మొగల్ అమీరుల్లా బేగ్, బాలరాజు,చక్రపాణి,ఉస్మాన్,సురేష్‌బాబు,నరసింహారావు,లింగమూర్తి, నరేంద్ర, ధర్మరాజు,దివ్యశ్రీ,బాలన్న,శ్రీ లక్ష్మీ,రామాయణం మధు, నరసింహయ్య, శ్రీలక్ష్మీ తదితరులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్, భాస్కరరావు, పెద్దరాజు సబ్ పోస్ట్ మాస్టర్లు, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఆర్ఆర్ అకాడమిక్ క్రీడాకారులు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని సోమల రమణారెడ్డి అకాడమీ క్రీడాకారులు రాష్ట్రస్థాయి రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ (అండర్ బి12) హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ఆర్ఆర్ అకాడమీ కోచ్ సుబ్బరాయుడు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ అకాడమీకు చెందిన క్రీడాకారులు నంద్యాల జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఈనెల 14వ తేదీ నుండి 17వ తేదీ వరకు కర్నూలు గుడ్ షెఫర్డ్ స్కూల్‌లో జరిగేటటువంటి రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను ఎస్వీఎన్ హరి ప్రసాద్ రెడ్డి, మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, డాక్టర్ సుజాత రెడ్డిలు క్రీడాకారులను అభినందిస్తూ క్రీడల అభివృద్ధి కొరకు ఆళ్లగడ్డలో సోమల రమణారెడ్డి అకాడమీ వారు క్రీడాకారులకు అన్ని విధాలుగా సహకరిస్తామని ఆన్నారు.

వాంతులు విరోచనాలతో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - రుద్రవరం : వాంతులు విరేచనాలతో కొండ మాయ పల్లె గ్రామానికి చెందిన గుర్రప్ప 36 మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. శనివారం గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన గుర్రప్ప గత 15 సంవత్సరాల క్రితమే తన తల్లిదండ్రులను కోల్పోయి తన సమీప బంధువుల వద్ద జీవిస్తూ పశువులను మేపుకుంటూ జీవనం సాగించేవాడు అన్నారు. శుక్రవారం వాంతులు విరేచనాలు రావడంతో ప్రభుత్వ వాహనంలో మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్యం కోసం తీసుకురావడం జరిగిందన్నారు. అక్కడినుండి ఆళ్లగడ్డ ఆరోగ్య కేంద్రానికి తరలించారు అన్నారు. మెరుగైన వైద్యం కోసం శనివారం 108వాహనంలో నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం జరిగిందన్నారు. అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందడం జరిగిందని వారు తెలిపారు. వాంతులు విరేచనాలతో వ్యక్తి మృతి చెందడంతో కొండ మాయ పల్లె గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.

విద్యార్థులకు వైద్యపరీక్షలు

విశాలాంధ్ర - మహానంది : మహానందిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులకు శనివారం వైద్యపరీక్షలు నిర్వహించారు. తిమ్మాపురం వాద్యశాలకు చెందిన ఎంపీ హెచ్ ఈఓ హుస్సేన్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు రక్త నమూనాలు సేకరించి మందులను అందజేశారు. ఈకార్యక్రమంలో పిహెచ్ఎన్ ఆమినాబి, సూపర్వైజర్ నరసింహారావు,హెచ్ఎం సత్యాలు, హెల్త్ అసిస్టెంట్ రహిమాన్, మహాలక్ష్మి, సునీత, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

విద్యార్థుల కోసం ప్లేస్మెంట్ డ్రైవ్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల పట్టణంలోని శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల క్యాంపస్ నందు ప్లేస్మెంట్ డ్రైవ్ జరుగునని కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి.రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెంగళూరు పట్టణంలోని కె 12 టెక్నో సర్వీసెస్ అనే సంస్థ శ్రీ రామకృష్ణ విద్యాసంస్థల విద్యార్థుల కోసం ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నారని, ఇందులో ఎంపికైన విద్యార్థులకు సంవత్సరానికి 3లక్షల వేతనంతో పాటు 1.5లక్ష రూపాయల వరకు ఇతర ప్రయోజకాలు ఉంటాయని విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరచాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ కేబీవీ సుబ్బయ్య మాట్లాడుతూ ఈ క్యాంపస్ ప్లేస్మెంట్‌కు 2025వ సంవత్సరం వరకు ఏదేని డిగ్రీ పూర్తి చేసిన ఈ కళాశాల విద్యార్థులతో పాటు 2026వ సంవత్సరంలో పూర్తి చేయబోతున్న తృతీయ సంవత్సరం లో ఉన్న విద్యార్థులు అర్హులని, అటువంటి విద్యార్థులు 15వ తేదీన జరగబోయే ఈ క్యాంపస్ ప్లేస్మెంట్ ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సమావేశంలో కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ ఇంతియాజ్ అహ్మద్, సీనియర్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ యు విఎస్ కుమార్, కె.సంపత్ కుమార్ పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ప్రజా ప్రతినిధులు, జిల్లా ప్రజల సహకారంతో కర్నూలు జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి నన్నారు. సెకండరీ హెల్త్ డైరెక్టర్‌గా పనిచేస్తూ జిల్లా కలెక్టర్‌గా నియమితులైన డా.ఏ.సిరి శనివారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్‌గా పదవీ బాధ్యతలను స్వీకరించారు. అనంతరం మత పెద్దలు సర్వమత ప్రార్థనలు నిర్వహించి జిల్లా కలెక్టర్‌కు ఆశీస్సులు అందచేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రధానంగా ప్రభుత్వ ప్రాధాన్యతలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, కర్నూలు నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడం, జిల్లాలో తాగునీటి సమస్యల పరిష్కారం, భూగర్భ జలాల పెంపు అంశాలపై దృష్టి పెడతామన్నారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్ ద్వారా జిల్లాలో పారిశ్రామికాభివృద్ధి చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని, తద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకు కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. విద్యా రంగం అభివృద్ధి, గ్రామీణ ప్రాంతంలో విద్యా రంగాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం పై కూడా దృష్టి పెడతామని, ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మరమ్మతు పనులు ఏమైనా ఉంటే, వాటిని చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, నాణ్యతతో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటా మన్నారు. రెవెన్యూకు సంబంధించిన భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు మేలు జరిగేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. తదనంతరం నూతన కలెక్టర్‌కు జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డీఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా అధికారులు, తదితరులు పుష్పగుచ్ఛాలతో జిల్లా కలెక్టర్‌కు అభినందనలు తెలిపారు.

తప్పుడు వార్తలు రాస్తే ప్రజలు విశ్వసించరు : మంత్రి

సమాజానికి ఉపయోగకరమైన వార్తలు రాయాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : సమాజానికి ఉపయోగపడే వార్తలు అందించాలని, తప్పుడు వార్తలు రాస్తే ప్రజలు విశ్వసించరని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. శనివారం మౌర్య ఇన్‌లోని పరిణయ ఫంక్షన్ హాలులో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో సీఆర్ మీడియా అకాడమీ సహకారంతో రెండ్రోజుల పాటు జరగనున్న జర్నలిస్టుల శిక్షణా తరగతులను సీఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు తదితరులతో కలిసి ప్రారంభించారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఈఎన్ రాజు అధ్యక్షత వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుత సమా జంలో మీడియాను బతికించుకోవాల్సిన బాధ్యత జర్నలిస్టులపై ఉంద న్నారు. ఒకప్పుడు పత్రికలంటే భయపడేవారన్నారు. కానీ, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. సోషల్ మీడియా విస్తరించిన నేపథ్యంలో అసలైన జర్నలిజం అమ్ముడు పోతుందని, అలాంటి వాటికి తావు లేకుండా విలేకరులకు పునశ్చరణ తరగతులు నిర్వహించడం మంచి విషయమన్నారు. ఇప్పటి కైనా సమాజంలో నాణ్యమైన జర్నలిజం కోసం కృషి చేయా లన్నారు. సమాజ మార్పులో జర్నలిజం కీలక పాత్ర పోషిస్తుం దన్నారు. అందుకోసం ప్రతి జర్నలిస్టు తమ స్వలాభం కోసం కాకుండా సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని ఆకాంక్షించారు.

జర్నలిజంలో నాణ్యత పెంచడానికే పునశ్చరణ తరగతులు : జర్నలిజంలో నాణ్యత పెంచడానికే ఈ పునశ్చరణ తరగతులు నిర్వహిస్తున్నామని సిఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ అన్నారు. 1996లో ఉమ్మడి రాష్ట్రంలో మీడియా అకాడమీని అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జర్నలిజంలో నాణ్యతను పెంచడానికి ఏర్పాటు చేశారని తెలిపారు. 2014 లో రాష్ట్రం రెండుగా విడిపోయిన తర్వాత రెండు రాష్ట్రాలకు మీడియా అకాడమీలు ఏర్పడ్డాయని, విశాలాంధ్ర పత్రికలో దాదాపు 30 ఏళ్లకుపైగా జర్నలిస్ట్‌గా పనిచేసి స్వర్గస్థులైన చక్రవర్తుల రాఘవాచారి పేరుతో సీఆర్ మీడియా అకాడమీగా పేరు మార్పు చేసి జర్నలిస్టులకు మెలకువలు అందించడం జరుగుతోందన్నారు. మనిషి ఎప్పటికీ నిత్య విద్యార్థి అని, ఎప్పటికప్పుడు వృత్తి నైపుణ్యాలు పెంచుకోవాల్సిన అవసరం చాలా ఉందన్నారు. ఇంటర్నెట్

వచ్చిన తర్వాత సోషల్ మీడియా విస్తృతంగా అభివృద్ధి చెందిందని, తద్వారా ప్రజలందరూ జర్నలిస్టులుగా సమాచారాన్ని అందిస్తున్నార న్నారు. ఇందులో మంచి, చెడు రెండూ ఉన్నాయని తెలిపారు. సమాజంలో జరుగుతున్న మంచిని ప్రజలకు తెలియజే యడంతో పాటు చెడును సరిదిద్దే దిశగా వార్తలను రాయడం జర్నలిస్టుల కర్తవ్యమని స్పష్టం చేశారు. ఈ పునశ్చరణ తరగతులు జర్నలిస్టుల నైపుణ్యాలు పెంచడానికి, సమాజంలో పాజిటివ్ జర్నలిజం బలోపేతానికి ఉపయోగ పడతాయని ఓ ఆంధ్రప్రదేశ్ సీఆర్ మీడియా అకాడమీ చైర్మన్ తెలిపారు. అంతకు ముందు షేక్ కరీముల్లా బృందం చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.కొండప్ప, ఐజేయూ సభ్యులు వెంకటసుబ్బయ్య, నాగరాజు, జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులుగౌడ్, గౌరవసలహాదారులు వైవీ క్రిష్ణారెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి సుంకన్న తదితరులు పాల్గొన్నారు. అనంతరం డెస్క్ కోఆర్డినేషన్ అంశంపై కర్నూలు ఆంధ్ర జ్యోతి ఎడిషన్ ఇంచార్జి నవీన్ నాయుడు, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అంశంపై సీనియర్ జర్నలిస్ట్, ఏఐ ట్రైనర్ విజయ్ కుమార్‌లు జర్నలిస్టులకు శిక్షణ ఇచ్చారు.

ట్రాన్స్‌ఫార్మర్‌కు ప్రహరీ గోడ నిర్మించాలి : సీపీఐ

విశాలాంధ్ర - కర్నూలు : నగర శివార్లలో ఉన్న రాజీవ్ గృహకల్ప కాలనీలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ప్రహరీ గోడ నిర్మించాలని సీపీఐ నగర సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు కోరారు. శనివారం సీపీఐ బృందం కాలనీలో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఎలాంటి భద్రతా వలయం లేయకపోవడం తో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. అధికారులు వెంటనే చుట్టు ప్రహరీ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు, ఖాలీల్, హుస్సేన్ పీరా, విజయ్, బాష, సూరి, షకీర్ పాల్గొన్నారు.

వర్షం పడితే.. ప్రయాణం నరకమే

విశాలాంధ్ర - పెద్దకడబూరు: మండల కేంద్రం నుంచి ఆదోనికి వెళ్లే ప్రధాన రహదారిలోని చిన్న కాలువ వద్ద భారీగా వర్షపు నీరు నిల్వ ఉంది. దీంతో ఈ రహదారిపై ప్రయాణం నరకప్రాయంగా తయారైంది. రహదారి గుంతలమయంగా తయారరైనా పట్టించుకునే నాధుడే కరువయ్యారు. దీనికితోడు వర్షం పడిన ప్రతిసారి పొలాల నుంచి భారీగా నీరు రహదారిపై ప్రవహిస్తుండడంతో పరిస్థితి దారుణంగా తయారైందని వాహనదారులు వాపోతున్నారు. రహదారిపై వెళ్లాలంటే ఎక్కడ గుంతలు ఉన్నాయో, ఎక్కడ పడిపోతామో అని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఉల్లి ఉత్పత్తులను పరిశీలించి జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: ఉల్లి మార్కెట్‌కు బారీగా తరలి వచ్చిన ఉత్పత్తులను నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎ.సిరి శనివారం ఉల్లి మార్కెట్‌కు వెళ్ళి పరిశీలించి, రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్‌తోపాటు జేసీ నవ్య, మార్కెట్ అధికారులు ఉన్నారు. మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో రైతుల నుండి కొనుగోలు చేసిన ఉల్లి పంటను బహిరంగ వేలం నిర్వహించారు. 1500 మెట్రిక్ టన్నుల ఉల్లిని వేలం ద్వారా హెూటల్ యజమానులు, రిటైల్ వ్యాపారస్తులు, విద్యాసంస్థల వారు కొనుగోలు చేశారు. వేలంలో క్వింటా రూ.50 నుండి రూ.400 పలికినట్లు మార్కెట్‌యార్డు కార్యదర్శి జయలక్ష్మీ తెలిపారు. అదివారం కూడా బహిరంగ వేలం నిర్వహించనున్నారు. మార్కెట్‌కు ఉత్పత్తులు తీసుకు వచ్చే రైతులు ముందుగా ఉల్లిని ఆరబెట్టి తీసుకురావాలని, లేనిపక్షంలో నష్టపోతారని తెలిపారు.

విజయనగర్ కాలనీలో గుడిసే కృష్ణమ్మ పర్యటన

విశాలాంధ్ర -ఆదోని రూరల్: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు విజయనగర్ కాలనీలో రోడ్లు అస్తవ్యస్థ మయ్యాయని, దీంతో ఇబ్బందులు పడుతున్నామంటూ ప్రజానీకం శనివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో గుడిసె కృష్ణమ్మకు మొర పెట్టుకున్నారు. దీంతో ఆమె విజయనగర్ కాలనీలో పర్యటించారు. ఈ పర్యటనలో ప్రజలు అనేక సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ లేక ఎక్కడికక్కడ గుంతలు ఏర్పడి ప్రజలు వర్షం వచ్చిందట్టే బిక్కుబిక్కుమంటూ జీవనం గడుపు తున్నామని వివరించారు. కాలనీ వాసుల కష్టాలు తెలుసుకున్న అనం తరం గుడిసి కృష్ణమ్మ మీడియాతో మాట్లాడుతూ తక్షణమే ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కాలనిలో తాత్కాలికంగా ఏదైనా పరిష్కారం చూపుతామన్నారు. కార్యక్రమంలో బాబురావు, లక్ష్మి నారా యణ, నాగరాజ్, భరత్, రాఘవరెడ్డి, విజయ్, రసూల్ పాల్గొన్నారు.

చిన్నపాటి వర్షానికే కారుతున్న ప్రభుత్వ భవనాలు

విశాలాంధ్ర - హెూళగుంద: మండల ప్రజలకు ప్రజా పరిపాలన అందించే ఎంపీడీవో కార్యాలయం వర్షానికి కారుతుంది. భవనం పైకప్పు చీలి పోవడంతో వర్షం నీరు కిందికి కారుతుంది. వర్షం నీటితో భవనమంతా తడిగా మారుతోంది. వర్షం నీరు చుక్కలు చుక్కలు కారణంతో అధికారులు వర్షం నీరు భవనంలో పడకుండా ప్లాస్టిక్ డబ్బాలను పెట్టి నీటిని అరికట్టారు. రోజూ ప్రజా సమస్యల కోసం ఎంపీడీవో కార్యాలయానికి వచ్చే ప్రజలలు భవనం కారడం చూడి ఆశ్చర్య పోతున్నారు. ఎంపీడీఓ రోజు విధులు నిర్వహించే భవనం కారడంతో విధులకు ఆటంకం ఏర్పడుతోంది. వర్షానికి పైకప్పు తడిసికిందకు పడితే ఎవరు దిక్కుఅంటూ అధికారులు భయాందోళన చెందుతున్నారు. కారుతున్న నీటితో భవనం చిత్తడిగా మారడమే కాకుండా ఎంతో విలువైన కాగితాలు తడిసి పోతున్నాయని వీఆర్వోలు బాధను వ్యక్తం చేస్తున్నారు. పశుచికిత్స ఆసుపత్రి ఎంతో పురాతనమైనది కావడంతో అక్కడ కూడా ఎంతో విలువైన ఔషధాలు, మందులు పాడైపోతున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. కనీసం కూర్చోవడానికి వీలుకుండా భవనమంత కారుతుందని, ఎక్కడ కూర్చుని పశువులకు చికిత్స అందించాలని సిబ్బంది బాధపడుతున్నారు.

సీడీపీవోను వెంటనే సస్పెండ్ చేయాలి : సీపీఐ

విశాలాంధ్ర -ఆలూరు : మండలంలోని కురవల్లి గ్రామ అంగన్వాడీ టీచర్ భువనేశ్వరిని ఆర్థిక వేధింపులకు గురిచేసి, అస్వస్థకు కారణమైన ఆలూరు సీడీపీవోను వెంటనే సస్పెండ్ చేయాలని సీపీఐ జిల్లా సమితి సభ్యుడు భూపేష్, ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి రంగన్న డిమాండ్ చేశారు. శనివారం అస్వస్థకు గురి అయిన అంగన్వాడీ టీచర్ భువనేశ్వరి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అస్వస్థకు కారణమైన విషయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లపై సీడీపీవో వేధింపులు ఎక్కువయ్యాయని, ఇప్పటికే ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక యాప్‌ల వల్ల పని ఒత్తిడి పెరిగి తీవ్రమైన మనోవేదనకు గురి అవుతున్నారన్నారు. సీడీపీఓ చిన్న, చిన్న లోపాలను సాకుగా చూపి, అంగన్వాడీ టీచర్లపై వేధింపులకు గురి చేయడం మామూలు అయిపోయిందని, దానితోపాటు సిడిపిఓ మామూలు మత్తులో తీవ్రమైన అవినీతి చేస్తుందని చెప్పారు. మంగళవారం జరిగిన సెక్టార్ మీటింగ్లో భువనేశ్వర్ పట్ల అనుచితమైన వ్యాఖ్యలు చేయడం వల్ల భువనేశ్వరి అక్కడే కుప్పకూలి పోయిందని, అయినా సీడీపీఓ నరసమ్మ అంగన్వాడీ టీచర్ పట్ల ఏమాత్రం సానుభూతి లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. అంగన్వాడీ టీచర్ తన విధుల పట్ల ఏమాత్రం నిర్లక్ష్యం చేయడం లేదని, సక్రమంగా ప్రభుత్వ ఇచ్చే పౌష్టికారాన్ని పంపిణీ చేయడం జరుగుతుందని, ప్రజల నుండి ఎలాంటి పిర్యాదులు లేవన్నారు. ఇప్పటికైనా ఐసీడీఎస్ జిల్లా అధికారులు వెంటనే స్పందించి, సమగ్రమైన విచారణ జరిపి, భువనేశ్వరి అస్వస్థతకు కారణమైన ఆలూరు సీడీపీఓ నరసమ్మను వెంటనే సస్పెండ్ చేయాలని, భవిష్యత్తులో ఆలూరు ప్రాజెక్టు పరిధిలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ఈ నెల 15న జిల్లాలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పర్యటన

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: ఈ నెల 15న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ జిల్లాలో పర్యటించనున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య ఓ ప్రకటనలో తెలిపారు. కటారుకొండ, ప్యాపిలి, పత్తికొండ, మనేకుర్తి, మొలగవల్లి గ్రామాల్లో పర్యటిస్తూ వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారని, పర్యటనలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

అలుపెరుగని పోరాటయోధుడు సురవరం

విశాలాంధ్ర - కర్నూలు : నమ్మిన సిద్ధాంతం కోసం కొన ఊపిరి వరకు ప్రజల పక్షాన పోరాటాలు కొనసాగించిన ఎర్రటి సూర్యుడు సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యుడు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్న గౌడ్, జి.రంగన్న తెలిపారు. శనివారం ఎమ్మిగనూరులోని సీపీఐ కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో ప్రజలతో చెరగని అను బంధాన్ని కలిగి ఉన్న ఏకైక నాయకుడు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి అన్నారు. లేబర్ స్టాండింగ్ కంట్రోల్ సభ్యుడిగా కార్మిక వర్గాల అభ్యున్నతికి ఎన్నో సూచనలు చేసిన ఘనత ఆయనది అని వారు కొనియాడారు. ఈ నెల 17వ తేదీన ఎమ్మిగ నూరు సురవరం సుధాకర్ రెడ్డి సంస్కరణ సభను తేర్ బజార్‌లోని మంజునాథ మినీ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ సంస్కరణ సభకు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనాలని కోరారు. సీపీఐ ఎమ్మిగనూరు, నందవరం, గోనెగండ్ల మండలాల కార్యదర్శులు రాజీవ్, గిడ్డయ్య, శ్రీరాములు, సీపీఐ సీనియర్ నాయకులు కేసీ జబ్బర్, దాదావలి, మాలిక్, విరుపాక్షి నాయుడు, వీరేష్, తిమ్మ గురుడు, విజయేంద్ర, ఖాజా, నరసింహులు, నాగరాజ్ పాల్గొన్నారు.

ఏఐఎస్ఏ రాష్ట్ర నూతన కార్యదర్శిగా నాగార్జున

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : విజయవాడలో జరిగిన ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్క్ షాప్‌లో ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఉంటూ విద్యా రంగ సమస్యలపై, ప్రజా సమస్య లపై పోరాటాలు చేసి గుర్తింపు తెచ్చుకున్న ఉమ్మడి జిల్లాకు చెందిన ఎస్.నాగార్జున నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఐసా కార్యక్రమంలో నూతన రాష్ట్ర కార్యదర్శి ఎస్.నాగార్జున మాట్లాడుతూ విద్యార్థి హక్కుల కోసం, సమాన విద్య కోసం, ప్రైవేటీకరణ, కాషాయికరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పట్టించు కోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను చైతన్య పరుస్తూ ఉద్యమాలను చేపడతామని తెలిపారు.

కొత్రపాటి టీచర్ రామయ్యకు ఘన నివాళులు



విశాలాంధ్ర - ఆదోని: ఏఐటీయూసీ సీనియర్ నాయ కులు కొఠారి మిల్లులో కార్మికుల సమస్యలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహించిన కీర్తిశేషులు కొత్రపాటి టీచర్ రామయ్య ఐదో వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏఐటీయూసీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమం ఏఐటీయుసీ జిల్లా సహాయ కార్యదర్శి ఓబీ నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అజయ్ బాబు మాట్లాడుతూ 1956 నుండి మృతి చెందే వరకు పార్టీ కోసం, సంఘటిత అసంఘటిత కార్మికుల సమస్యల కొరకు నిరంతరం పరితపిస్తూ పార్టీ నిర్మాణంలో భాగంగా తన జీవితం అంకితం చేసిన టీచర్ రామయ్య సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు వైటి భీమేష్, ప్రధాన కార్యదర్శి బి.వెంకన్న, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుదర్శన్, మండల కార్యదర్శి కల్లుబావి రాజు, సహాయ కార్యదర్శి లక్ష్మీనారాయణ, జిల్లా సమితి సభ్యులు సి.హుసేని ఎస్.షేక్షావలి పాల్గొన్నారు.

జాతీయలోక్ అదాలత్ 8122 కేసులు పరిష్కారం

విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్ : జాతీయలోక్ అదాలత్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి ఆధ్వర్యంలో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో కర్నూలు, నంద్యాల జిల్లాల్లో 8122 కేసులు పరిష్కార మయ్యాయి. శ్రీశైలం ప్రాజెక్టు భూసేకరణలో నష్టపోయిన 60 మంది రైతుల వారసులకు రూ.83,96,374 నష్టపరిహారాన్ని ఇప్పించారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ మొత్తం రెండు జిల్లాల్లో 20 బెంచీలను ఏర్పాటు చేసి, 8122 కేసులను పరిష్కరించామన్నారు. ఈ సమావేశంలో మొదటి అదనపు జిల్లా జడ్జి కమలాదేవి, ఆరవ అదనపు జిల్లా జడ్జి వాసు, సీపీఐ కోర్టు జిల్లా జడ్జి శోభా రాణి, కర్నూలు బార్ ప్రసిడెంట్ హరినాథ్ చౌదరి, శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్, రిటైర్డ్ అదనపు జిల్లా జడ్జి లక్ష్మినరసింహారెడ్డి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి మల్లేశ్వరి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సరోజనమ్మ, జూనియర్ సివిల్ జడ్జి కిరణ్ కుమార్, కోర్టుమా నిటరింగ్ సీఐ రామానాయుడు, న్యాయవాదులు పాల్గొన్నారు.

నేడు సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ

విశాలాంధ్ర-పత్తికొండ: నేడు పత్తికొండలో సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభను పట్టణంలోని కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు సీపీఐ మండల కార్యదర్శి యు.కారుమంచి తెలిపారు. సురవరం సంస్మరణ సభకు ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్యలు హాజరవుతారని పార్టీ శ్రేణులు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.

రంజిత్ కుటుంబాన్ని ఆదుకోవాలి

విశాలాంధ్ర - హెూళగుంద: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బోయ రంజిత్ కుటుంబాన్ని ఆదుకోవాలని కర్నూలు జిల్లా ఏపీ వీబీఎస్ అధ్యక్షుడు ఎల్లార్తి అర్జున్ శనివారం డిమాండ్ చేశారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న యువకుడు మృతి చెందడంతో కుటుంబానికి ఉపాధి కరువైంది అని ఆరోపించారు. ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల యువకుడి ప్రాణం పోయిందన్నారు. ఉపాధి కోసం మృతుడు రోజు హెూలాగుందాకు వెళ్లి ఫోటోగ్రఫీ పని చేసేవాడని, వచ్చిన కూలీతో కుటుంబాన్ని పోషించేవాడని అన్నారు. ఇంటి పెద్ద కుమారుడు కోల్పోవడంతో తల్లిదండ్రులు దిక్కులేని అనాథలుగా మారారని అందువల్ల ఆర్టీసీ యాజమాన్యం, సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని రంజిత్ కుటుంబానికి రూ.50 లక్షల ఆర్థిక సాయం అందించాలని, లేకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమం

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : స్థానిక డాక్టర్స్ కాలనీలో ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాలలో స్కందన్షి ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ వారి సహకారంతో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఇందిరా శాంతి ఆధ్వర్యంలో స్కందాన్షీ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రతినిధి కుమారి హన్సిక సహకారంతో కళాశాల ప్రాంగణంలో దాదాపు రెండు వందల మొక్కలు నాటే కార్యక్రమం ఈరోజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వ్యాయామ అధ్యాపకులు శ్రీని వాసరెడ్డి, ఎన్సీసీ ఆఫీసర్ కాష్లి నాయక్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు సోమశేఖర్, రోషన్న, అధ్యాపకులు నాగన్న, మాదన్న, పర్యావరణ ప్రేమికులు రిటైర్డ్ డిఎఫ్ఒ జయచంద్రారెడ్డి, రిటైర్డ్ ఎమ్పీడీవో చంద్రశేఖర్ రావులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లేందుకు బురద రోడ్డే దిక్కు

విశాలాంధ్ర - హెూళగుంద: మండల విద్యాధికారి, తహసీల్దార్, ఎంపీడీఓ, గ్రామ సచివాలయం, ఎన్టీఆర్ సుజల స్రవంతి భవనం, ఆర్ఎస్‌కే కేంద్రాలు, హౌసింగ్, వెలుగు, ఉపాధి కార్యాలయంతోపాటు గోదాములకు సీసీ రోడ్లు లేక బురదరోడ్లలోనే ప్రజలులు, అధికారులు తిరుగుతున్నారు. వర్షానికి రోడ్లు చిత్తడిగా, బురదకుంటగా ఉండడం వల్ల ద్విచక్ర వాహనాలు బురదలో వెళ్లలేక కిందకు పడిపోతున్నాయని అధికారులులు తెలిపారు. బురద, చిత్తడి రోడ్డులో దివ్యాంగులు ఎలా నడిచి పని చేయాలని, బురదలో నడిచి కిందకపడి గాయాల పాలవుతున్నామని దివ్యాంగులు ఆందోళన చెందారు. ప్రభుత్వ కార్యాలయాలకు వందలాదిమంది రోజు తిరిగే రోడ్డును అధికారులు పట్టించుకోక పోవడంతో ప్రజలకు, అధికారులకు బురద రోడ్డు దిక్కైంది. చిన్నపాటి వర్షం కురిస్తే చాలు రోడ్డంతా బురదకుంటగా, చిత్తడిగా మారుతుందని కనీసం కాలు మోపి నడవాలన్న గగనంగా మారిందని మహిళ సిబ్బంది తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలకు ప్రహరీ గోడలు లేకపోవడంతో పందులు, ఆవారా పశువులు విచ్చల విడిగా తిరుగుతున్నాయని ప్రజాసంఘాల నాయకులు ఆరోపించారు. ప్రభుత్వ కార్యాలయ చుట్టూ పిచ్చి మొక్కలు ఎక్కువగా పెరిగాయని, దీంతో విష పురుగులు పట్టపగలే తిరుగు తున్నాయన్నారు. పిచ్చి మొక్కల ఆశ్రయానికి కొందరు మల మూత్ర విసర్జన చేయడం వల్ల కార్యాలయాలు కంపు కొడుతున్నాయి కార్యాలయ సిబ్బందిలు తెలిపారు. దుర్గంధాన్ని భరించలేకపోతున్నామని, దీనివల్ల అనారోగ్యానికి గురవుతున్నామన్నారు. సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళడానికి కొత్తగా సీసీ రోడ్డు నిర్మించాలని, కార్యాలయాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని కోరుతున్నారు.

ప్రజల సహకారంతోనే కార్యాలయం నిర్మాణం

విశాలాంధ్ర - ఆదోని రూరల్: ప్రజల సహాయ సహకారాలతోనే సీపీఐ కార్యాలయం నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఆ పార్టీ మండల కార్యదర్శి కల్లుబావిరాజు, ఏపీ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి మదిరి ఎల్లప్ప అన్నారు. శనివారం మండలంలోని బైచిగేరి గ్రామంలో కార్యలయ నిర్మాణానికి డోర్ టు డోర్ తిరుగుతూ విరివిగా విరాళాలు సేకరించారు. గ్రామంలోనే సీపీఐ కార్యాలయం నిర్మాణం చేపడతామంటే గ్రామ ప్రజలు ఎంతో ఆనందదాయకంగా విరాళాలు సమకూర్చారు. ప్రజల వైపు ఉంటూ ప్రజల కోసం పోరాటం చేసే ఏకైక పార్టీ సీపీఐ అని వారన్నారు. అధికారం కోసం పోరాటం చేసే పార్టీ సీపీఐ కాదని, ప్రజల యొక్క హక్కులు సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ సాధన కోసం కృషి చేసే పార్టీ అని కొనియాడారు. గ్రామ నడిబొడ్డున చావుడి ముందు నిర్మాణం చేపట్టే సీపీఐ కార్యాలయానికి సానుభూతి పరులు, రైతులు కార్మికులు కర్షకులు వివిధ రకాల వృత్తిదారులు ఎవరికి తోచినంత వారు విరి విరి విరాళాలు ఇచ్చి సీపీఐ నిర్మాణానికి చేయి చేయి కలిపి నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు కొత్తూరు గంగన్న, గ్రామ శాఖ నాయకులు కిషన్ సింగ్, శేషప్ప, రాజు గౌడ్, వడ్డే రాముడు, రతన్ సింగ్, తెలుగు రాజు, రవి, తెలుగు ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

దశమి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర- గోనెగండ్ల: మండల కేంద్రంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ చింతలముని, నల్లారెడ్డి స్వామి, వారి దశమి ఉత్సవాలకు శనివారం ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు. మండలంలో ప్రసిద్ధిగాంచిన దశమి ఉత్సవాలకు పాల్గొనడంతో ఆలయ అర్చకులు ప్రత్యేక స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని రైతులు కళ్ళల్లో ఆనందంగా, ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర రెడ్డిని గంజహళ్లి రోడ్డు నుంచి ఊరేగింపుగా హైస్కూల్ వరకు వెళ్లారు. రాష్ట్రస్థాయి ఒంగోలు ఎద్దుల పోటీలు ఎమ్మెల్యే బండలాగుడు పోటీలను ప్రారంభించారు. గోనెగండ్ల గ్రామ ప్రజలకు, ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి దశమిశుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ డాక్టర్ తిరుపతయ్య నాయుడు, టీడీపీ నాయకులు సర్పంచ్ పూజారి హైమవతి, అడ్వకేట్ చంద్రశేఖర్, అక్బర్, టౌన్ అధ్యక్షుడు మహెళ రహమతుల్లా, బాబు నాయుడు, అడ్వకేట్ వెంకటేశ్వర్లు, కడపల

చిన్న వెంకటేశ్వర్లు,కొత్తంటి పక్రుర్ ద్దీన్, గోకారి, మదీనా, నూర్ అహ్మద్, కందనాతి ఉసేన్, గానిగ రహిమ్ తుల్లా, శివన్న, వెంకటేష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. శ్రీశ్రీశ్రీ చింతలముని నల్లారెడ్డి స్వామి వారి దశమి మహెూత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు జనసేనా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి రేఖా గౌడ్ నిర్వహించారు.

దసరా పండుగకు మధ్యంతర భృతి ప్రకటించాలి

విశాలాంధ్ర - ఆదోని రూరల్: ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన 30శాతం మధ్యంతర భృతి దసరా పండగకు ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఎస్టీయూ రాష్ట్ర పురపాలక కన్వీనర్ వీరచంద్ర యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మీడియతో మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం దసరా పండుగకు మధ్యంతర భృతి ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటి వరకు నాలుగు డీఏలు పెండింగ్లో ఉన్నాయని, కనీసం రెండు డీఏలు అయినా దసరా పండుగకు ప్రకటించాలన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు అవుతున్నా కూడా ఉపాధ్యాయులకు సంబంధించిన ఆర్థికపరమైన అంశాలు

పెండింగ్లో ఉన్నాయన్నారు. వాటిని పరిష్కరించక పోవడం చాలా బాధాకరమన్నారు. ఎస్టీయూ నాయకులు జి.శ్రీనివాసులు, బి.శ్రీనివాసులు, జయరాం, నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో..

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 14, సెప్టెంబర్ 2025

25 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : పట్టణంలోని శ్రీరాఘవేంద్ర పబ్లిక్ స్కూల్లో 2000-01 సంవత్సరం పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. పాఠశాల కరస్పాండెంట్ ఎర్రం పాపిరెడ్డి, ప్రిన్సిపాల్ మాలతిల ఆధ్వర్యంలో శ్రీ రాఘవేంద్ర స్వామి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాలతి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలను మరిచిపోకుండా ఇలా అందరూ కలిసి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆనాడు తమ పాఠశాలలో క్రమశిక్షణతో కూడుకున్న విద్యను అభ్యసించిన విద్యార్థులందరూ ఈరోజు ఉన్నత స్థానాలలో ఉండడం ఎంతో గర్వ కారణం అన్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ అజ్ఞానాంధ కారాన్ని తొలగించి విజ్ఞానాన్ని ప్రసాదించిన గురువులను ఈరోజు అందరూ కలిసి సత్కరించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు పాఠశాల ప్రిన్సిపాల్ మాలతి, ఉపాధ్యాయులు వసంత లక్ష్మి, మహేశ్వర్ రెడ్డి, మునీర్ భాష, నరసింహారెడ్డి, లక్ష్మీపతి, వెంకటేశ్వర్లు, జనార్ధన్, భాస్కర్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్, బెంగళూరు, కర్నూల్, తదితర ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు సౌజన్య, డా.తనూజ, రజని, జాకీర్ హుస్సేన్, జమాల్ హుస్సేన్, హరికృష్ణ, నరసింహ చక్రవర్తి, ఆదినారాయణ, మహబూబ్ పీరా, సుబ్రమణ్యం, సురేష్, రఘుకార్తీక్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

చురుగ్గా సాగుతున్న దర్గా పనులు

విశాలాంధ్ర – హొళగుంద: ఎల్లార్తి షేక్షావలి, షాషావలి 363వ ఉరుసు సందర్భంగా దర్గాలు పనులు చురుగ్గా సాగుతున్నాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దర్గా ఈవో ఇమ్రాన్, ఇన్స్‌పెక్టర్ సుహైల్, దర్గా నిర్వాకుడు సాహిర్ ఖాన్, టీడీపీ నాయకులు సర్దార్, బిందప్ప, ఆధ్వర్యంలో పూడికతో నిండిపోయిన డ్రైనేజీలను శుభ్రపరిచారు. దర్గా పరిసర ప్రాంతం అంత నిండిన చెత్తను జెసిపి యంత్రం ద్వారా తొలగించారు. షేక్షావలి, షాషావలి, దూద్ పేరా, జండా కట్టాలకు కొత్త రంగును కార్మికుల ద్వారా వేయించారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా ఐదు ఎకరాల భూమిని తీసుకుని జెసిబి ద్వారా వాహనాల పార్కింగ్ కోసం చదును చేశారు. మహిళలకు ప్రత్యేకంగా మరుగుదొడ్లు, స్నానపు గదులు నిర్మిస్తామని దర్గా నిర్వాహకుడు సాఫీర్ ఖాన్ తెలిపారు. దర్గా కమాన్ నుండి పెద్దదర్గాల వరకు రంగు రంగుల విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తామని, తాగునీటి కోసం కొత్త బోరు వేయించామని పరిశుద్ధం లోపించకుండా అన్ని చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. గృహాలకు కొత్త రంగు వేసామని, పరిశుభ్రంగా ఉంచామని, తాగునీరు కొరత లేకుండా కొత్తగా మంచినీటి ట్యాంకులు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఉరుసులో పాల్గొనే భక్తులకు అన్ని వసతులు కల్పించడానికి చర్యలు తీసుకున్నామని ఈవో ఇమ్రాన్ తెలిపారు. సర్పంచ్ కురువ చాముండేశ్వరి, వైకాపా జిల్లా అధ్యక్షుడు ఎస్కే గిరి, నాయకుడు దర్గన్న ఆధ్వర్యంలో గ్రామంలోని డ్రైనేజీలు చెత్తతో నిండి పోవడంతో చెత్తను కార్మికుల ద్వారా తొలగించారు. కొత్తగా వీధి దీపాలను బిగించారు పంచాయతీ నిధుల ద్వారా ప్రజలకు, భక్తులకు మంచినీరు, విద్యుత్, పారిశుద్ధ్యం లోపించకుండా చర్యలు చేపట్టామని అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రభులకు ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉరుసు ఉత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సర్పంచ్ కురవ చాపండేశ్వరి విజ్ఞప్తి చేశారు.

సమిష్టి కృషితో జిల్లాను అభివృద్ధి చేద్దాం

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు : సమిష్టి కృషితో జిల్లాను అభివృద్ధి చేద్దామని జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి జిల్లా అధికారులతో కోరారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ కర్నూలు కలెక్టర్‌గా మొదటి పోస్టింగ్ అని తెలిపారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు అధికారులందరూ సహకరించాలని కోరారు. కలెక్టర్‌లుగా నియమితులైన వారందరితో ముఖ్యమంత్రి మాట్లాడారని, జిల్లాలను అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చి దిద్దాలని ఆదేశించారన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలపై ప్రత్యేక దృష్టి సారించి, అధికారులు పని చేయాలని సూచించారు. ప్రజలకు మేలు జరిగే విధంగా, సంక్షేమాన్ని అందించే విధంగా, అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కోర్టు కేసులు, ఆర్టీఐ అంశాల్లో అలసత్వం వహించకుండా వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. పనుల్లో వేగం ముఖ్యం అని కలెక్టర్ స్పష్టం చేశారు. వివిధ శాఖల మధ్య సమన్వయం అవసరం అని, ప్రజల సంక్షేమం కోసం సమష్టిగా పని చేద్దామన్నారు. సానుకూల దృక్పథంతో, సంతోషకర వాతావరణంలో, స్మార్ట్‌గా పని చేద్దామని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా అధికారులు పరిచయం చేసుకుని, పుష్పగుచ్ఛాలు అందించి కలెక్టర్‌కు అభినందనలు తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, డీఆర్‌ఓసీ వెంకట నారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్ విజయవంతం

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : పట్టణంలోని కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం విజయవంతమైంది. జిల్లా అదనపు న్యాయమూర్తి రాజేంద్ర బాబు ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. లోక్ అదాలత్ కోసం రెండు బెంచ్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. ఆళ్లగడ్డ సీనియర్, జూనియర్ న్యాయస్థానాలకు సంబంధించి సీనియర్ సివిల్ జడ్జి శైలజ ఆధ్వర్యంలో ఒక బెంచ్ ఏర్పాటు చేయడం జరిగింది. మొత్తం 374 కేసులు పరిష్కారం కాగా ఇందులో సివిల్ కేసులు ఏడు, ఐపీసీసీ కేసులు 56, ఎంవిఓపి కేసులు ఆరు, డివిసి ఒకటి, ఎంసి నాలుగు, ఎక్సైజ్ 2, అడ్మిషన్స్ 19, ఎస్టీసీలు 279 కేసులు పరిష్కరించి రూ.50,81,500 అవార్డులను ప్రకటించడం జరిగిందని కోర్టువర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శివ ప్రసాదరావు, సుబ్బయ్య శెట్టి, బెంచి మెంబర్ డిసి విజయ్, ఏజీపీ బాల గురెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు శివరామిరెడ్డి, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.

మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి రుణపడి ఉంటా

విశాలాంధ్ర – బనగానపల్లె: మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి రుణపడి ఉంటానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూర్ భాషా దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ దూదేకుల మహబూబ్ కాసిం సాహెబ్ అన్నారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి తెలుగుదేశం పార్టీ బనగానపల్లె పట్టణ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూర్ బాషా దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ దూదేకుల మహబూబ్ ఖాసీం సాహెబ్ సాలువతో సన్మానించి బీసీ దంపతుల చిత్రపటాన్ని బహూకరించి తనకు పదవి రావడానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి కార్యాలయంలో బీసీ రాజా రెడ్డిని కలిసి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దూదేకుల సంఘం నాయకులు అవుకు తిక్కన, యాగంటి పల్లె దస్తగిరి, భానుముక్కల సొసైటీ డైరెక్టర్ దస్తగిరి పాల్గొన్నారు.

చెట్లను నాటుదాం.. పర్యావరణాన్ని రక్షిద్దాం

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ: ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో శనివారం వృక్షయజ్ఞం సొసైటీ ఆధ్వర్యంలో నాడు నేడు కార్యక్రమంలో భాగంగా వృక్ష యజ్ఞం వ్యవస్థాపకురాలు లావణ్య మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు మొక్కలు ఆవశ్యకత గురించి తెలిపారు. ప్రతి ఒక్కరూ చెట్లను నాటడం ద్వారా భవిష్యత్తులో ఆక్సిజన్ కొరత లేకుండా జీవించగలుగుతామని వివరించారు. నేటి బాలలే రేపటి పౌరులు అన్నట్లుగా, సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి మొక్కలను నాటితే రేపటి తరాలకు అవి చక్కని నీడ, ఫలసాయాన్ని ఇస్తాయని వివరించారు. అనంతరం వందమంది భక్తులకు ఉచితంగా పారిజాతం, మారేడు, తులసి, కానుగ, వేప వంటి మొక్కలను పంపిణీ చేశారు. వృక్షయజ్ఞం సొసైటీ అధ్యక్షురాలు లావణ్య చేస్తున్న కృషిని పలువురు అభినందించారు.

బాల్య వివాహాలపై అర్చకులకు అవహన సాధస్సు

విశాలాంధ్ర – మహానంది : బాల్య వివాహాలు వలన కలిగే అనర్థాల గురించి మహానంది అర్చకులకు శనివారం అవగాహనా సదస్సు హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారి నిర్వహించరు ఈ సందర్భంగా నంద్యాల పరిధిలో దేవాలయాలు మసీదులు చర్చిలు మొదలగు వాటిలో పురోహితులకు అర్చకులకు పాస్టర్లకు ఖాజీలకు బాల్యవివాహాల వలన కలిగే నష్టాలు గురించి అవగాహన కల్పించి వారి చేత బాల్యవాహాలు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో యాక్సిస్టు జస్టిస్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఓ. సంపత్ కుమార్ రాజు మహానంది దేవాలయ ప్రధాన అర్చకులు పూర్ణానంద శర్మ, ఆలయ ఇంచార్జ్ నాగమల్లయ్య మొదలగువారు పాల్గొనడం జరిగింది.

భక్తుల రద్దీతో శ్రీవాసపురం కిటకిట

విశాలాంధ్ర – రుద్రవరం : మండల కేంద్రానికి సమీపంలో వెలసిన శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయం శనివారం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. శనివారం ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి గోపి శర్మ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామికి కుంకు మార్చన, ధూప దీప నైవేద్యాలతో పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. పూజా కార్యక్రమానికి పలు జిల్లాల నుంచి భక్తులు తరలివచ్చి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయండి

విశాలాంధ్ర –చిప్పగిరి: రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల కొరకు మంజూరు చేసిన గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆలూరు డివిజన్ అధికారి విజయ్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని నగర డోన గ్రామంలోని గృహ నిర్మాణ పనులను ఆలూరు డివిజన్ అధికారి విజయ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదల కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఇంటి స్థలంతో పాటు గృహాలను మంజూరు జరిగిందన్నారు. గృహాలు మంజూరైన ప్రతి లబ్ధిదారులు గృహ నిర్మాణ పనులను వేగవంతం చేసి, పూర్తి చేయాలన్నారు. గృహ నిర్మాణం కొరకు రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారుని ఖాతాకు రూ.1.80 లక్షలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గృహ నిర్మాణ పనుల్లో ఎలాంటి సమస్యలు తలెత్తినా హౌసింగ్ అధికారుల దృష్టికి తీసుకొచ్చి, సమస్యను పరిష్కరించు కోవాలన్నారు. లబ్ధిదారుల గృహ నిర్మాణాలనుబట్టి బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని, గృహ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. కార్యక్రమంలో మండల హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ కుమార్, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం

విశాలాంధ్ర – కర్నూలు సిటీ: చదువుకున్న యువతకు ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగ రాజు అన్నారు. కర్నూలు నగరంలోని సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళా శాలలో నిర్వహించిన జాబ్ మేళాలో ఆయన పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఎంపీ ఉద్యోగాల కోసం వచ్చిన యువతీ యువకులతో మాట్లా డి చదువు, ఉద్యోగాల ప్రాముఖ్యతను తెలియజేసారు. ఆయన మాట్లా డుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనకు సీఎం చంద్రబాబు బాబు, మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని, అందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా నిరంతరం జాబ్ మేళాలు నిర్వహిస్తున్నారన్నారు. జాబ్ మేళాలను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. ఇక కరువు, వలసలతో వెనుకబడిన జిల్లా పారిశ్రా మికంగా అభివృద్ధి చెందబోతుందన్న ఆయన, ఓర్వకల్లు వద్ద డ్రోన్ హబ్‌తో పాటు సెమి కండక్టర్‌లు త్వరలో ఏర్పాటు కాబోతు న్నాయని, వాటి ద్వారా జిల్లా వాసులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.

విజయనగర్ కాలనీలో గుడిసే కృష్ణమ్మ పర్యటన

విశాలాంధ్ర –ఆదోని రూరల్: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు విజయనగర్ కాలనీలో రోడ్లు అస్త వ్యస్థ మయ్యాయని, దీంతో ఇబ్బందులు పడుతున్నామంటూ ప్రజానీకం శనివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో గుడిసె కృష్ణమ్మకు మొర పెట్టుకున్నారు. దీంతో ఆమె విజయనగర్ కాలనీలో పర్య టించారు. ఈ పర్యటనలో ప్రజలు అనేక సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ లేక ఎక్కడికక్కడ గుంతలు ఏర్పడి ప్రజలు వర్షం వచ్చిందట్టే బిక్కుబిక్కుమంటూ జీవనం గడుపు తున్నామని వివరించారు. కాలనీ వాసుల కష్టాలు తెలుసుకున్న అనం తరం గుడిసి కృష్ణమ్మ మీడియాతో మాట్లాడుతూ తక్షణమే ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కాలనిలో తాత్కాలికంగా ఏదైనా పరిష్కారం చూపు తామన్నారు. కార్యక్రమంలో బాబురావు, లక్ష్మి నారాయణ, నాగరాజ్, భరత్, రాఘవరెడ్డి, విజయ్, రసూల్ పాల్గొన్నారు.

అంబేద్కర్ గురుకులాలకు పాత టైం టేబుల్ ప్రవేశపెట్టాలి : ఎస్టీయూ

విశాలాంధ్ర – కర్నూలు : డాక్టర్ మాఆర్ అంబేద్కర్ గురుకులాల్లో ఉపాధ్యాయులకు పాత టైం టేబుల్ ప్రవేశపెట్టాలని ఎస్టీయూ గురుకుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు డా.కె.లక్ష్మి నారాయణ అన్నారు. శనివారం కర్నూలులోని సలాంఖాన్ భవన్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల టీచర్స్ జిల్లా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు యు.ప్రదీప్ మాట్లాడుతూ గురుకులాలలో జీవో నెంబర్ 46 ప్రకారం 7:45 నిమిషాల నుండి 3 గంటల వరకు టైం టేబుల్ ప్రస్తుతం అమలులో ఉందని, ప్రస్తుతం రాష్ట్రంలో చాలా గురుకులాల్లో క్వార్టర్స్ లేవని, ఉన్నా ఆర కొరగా ఉన్నాయని, దీంతో పాత టైం టేబుల్ 8:45 నిమిషాల నుండి 4 గంటల వరకు అమలు చేసినా, స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్, జీఓఎంఎస్ నెం.46 ప్రకారం విధులు కొనసాగించవచ్చని తెలిపారు. ఎస్టీయూ గురుకులాల విభాగం నాయకులు నబీరసూల్ మాట్లాడుతూ గురుకులాల్లో క్వార్టర్స్‌కు గత ఒకటిన్నర ఏదాది నుండి పూర్తి హెచ్‌ఆర్‌ఏ పేరుతో దాదాపు రూ.8 వేల నుండి 15వేల వరకు వసూలు చేస్తున్నారని, ఈ క్వార్టర్స్ దాదాపు 40 ఏళ్ల కింద నిర్మించినా, నేటి వరకు ఎలాంటి మరమ్మతులకు నోచుకోలేదన్నారు. గతంలో లాగా నిర్ణీత హెచ్‌ఆర్‌ఏ వసూలు చేయాలని కోరారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి కిరణ్ రాజు మాట్లాడుతూ గతం నుండి పెండింగ్‌లో ఉన్న ప్రిన్సిపల్ మెయిన్‌టెనెన్స్ బిల్లులు విడుదల చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్టీయూ గురుకుల విభాగం నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, నరసింహ స్వామి, మునియ్యా, విజయ భాస్కర్, గురుకుల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు,

కళారాధన పోటీల్లో ఆకట్టుకునేలా కథలు చెప్పిన చిన్నారులు

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల : కళారాధన నంద్యాల ఆధ్వర్యంలో, నంద్యాల లయన్స్ క్లబ్, ఐఎంఏల సంయుక్త నిర్వహణలో, రాష్ట్ర సాంస్కృతిక శాఖ సృజనాత్మక సంస్కృతి సమితి సహకారంతో ఈ నెల ఒకటో తేదీ నుండి నిర్వహిస్తున్న మాతృభూమికి కళార్చన పోటీలలో భాగంగా శనివారం జూనియర్ విభాగంలో డాక్టర్ రవి కృష్ణ క్విజ్ మాస్టర్‌గా, కళారాధన కార్యనిర్వాహక కార్యదర్శులు శ్రీకాంత్, రవి ప్రకాష్‌ల నిర్వహణలో క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ రోజు జరిగిన క్విజ్ పోటీలో ఏడు పాఠశాలల నుండి ఐదు మందితో కూడిన జట్లు పోటీ పడ్డాయి. దేశ స్వాతంత్ర ఉద్యమ చరిత్ర, గాంధీజీ జీవితం, క్రీడలు, సాంస్కృతిక రంగం, సైన్స్ అండ్ టెక్నాలజీ, చరిత్ర, సాహిత్యం వంటి అంశాలపై ఎనిమిది రౌండ్లలో రెండు గంటలపాటు సాగిన క్విజ్ పోటీలో విద్యార్థులు అబ్బురపరిచేలా సమాధానాలు చెప్పి ప్రతిభను చాటుకున్నారు.

జూనియర్ క్విజ్ పోటీ విజేతలు : గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్, రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలవగా, గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, సత్యసాయి స్కూల్ తృతీయ స్థానం సాధించారు. చాణక్య, జ్యోతిర్మయి, టీకే పురపాలక పాఠ శాలల జట్లు స్పెషల్ జ్యూరీ బహుమతులు సాధించారు.

సీడీపీవోను వెంటనే సస్పెండ్ చేయాలి : సీపీఐ

విశాలాంధ్ర –ఆలూరు : మండలంలోని కురవల్లి గ్రామ అంగన్వాడీ టీచర్ భువనేశ్వరిని ఆర్థిక వేధింపులకు గురిచేసి, అస్వస్థకు కారణమైన ఆలూరు సీడీపీవోను వెంటనే సస్పెండ్ చేయాలని సీపీఐ జిల్లా సమితి సభ్యుడు భూపేష్, ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి రంగన్న డిమాండ్ చేశారు. శనివారం అస్వస్థకు గురి అయిన అంగన్వాడీ టీచర్ భువనేశ్వరి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అస్వస్థకు కారణమైన విషయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లపై సీడీపీవో వేధింపులు ఎక్కువయ్యాయని, ఇప్పటికే ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక యాప్‌ల వల్ల పని ఒత్తిడి పెరిగి తీవ్రమైన మనోవేదనకు గురి అవుతున్నారన్నారు. సీడీపీఓ చిన్న, చిన్న లోపాలను సాకుగా చూపి, అంగన్వాడీ టీచర్లపై వేధింపులకు గురి చేయడం మామూలు అయిపోయిందని, దానితోపాటు సిడిపిఓ మామూలు మత్తులో తీవ్రమైన అవినీతి చేస్తుందని చెప్పారు. మంగళవారం జరిగిన సెక్టార్ మీటింగ్లో భువనేశ్వర్ పట్ల అనుచితమైన వ్యాఖ్యలు చేయడం వల్ల భువనేశ్వరి అక్కడే కుప్పకూలి పోయిందని, అయినా సీడీపీఓ నరసమ్మ అంగన్వాడీ టీచర్ పట్ల ఏమాత్రం సానుభూతి లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. అంగన్వాడీ టీచర్ తన విధుల పట్ల ఏమాత్రం నిర్లక్ష్యం చేయడం లేదని, సక్రమంగా ప్రభుత్వ విచ్చే పౌష్టికారాన్ని పంపిణీ చేయడం జరుగుతుందని, ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదులు లేవన్నారు. ఇప్పటికైనా ఐసీడీఎస్ జిల్లా అధికారులు వెంటనే స్పందించి, సమగ్రమైన విచారణ జరిపి, భువనేశ్వరి అస్వస్థతకు కారణమైన ఆలూరు సీడీపీఓ నరసమ్మను వెంటనే సస్పెండ్ చేయాలని, భవిష్యత్తులో ఆలూరు ప్రాజెక్టు పరిధిలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

అలుపెరుగని పోరాటయోధుడు సురవరం

విశాలాంధ్ర – కర్నూలు : నమ్మిన సిద్ధాంతం కోసం కొన ఊపిరి వరకు ప్రజల పక్షాన పోరాటాలు కొనసా గించిన ఎర్రటి సూర్యుడు సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యుడు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్న గౌడ్, జి.రంగన్న తెలిపారు. శనివారం ఎమ్మిగనూరులోని సీపీఐ కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో ప్రజలతో చెరగని అనుబంధాన్ని కలిగి ఉన్న ఏకైక నాయకుడు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి అన్నారు. లేబర్ స్టాండింగ్ కంట్లో సభ్యుడిగా కార్మిక వర్గాల అభ్యున్నతికి ఎన్నో సూచనలు చేసిన ఘనత ఆయనది అని వారు కొనియాడారు. ఈ నెల 17వ తేదీన ఎమ్మిగనూరు సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభను తేర్ బజార్‌లోని మంజునాథ మినీ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ సంస్మరణ సభకు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనాలని కోరారు. సీపీఐ ఎమ్మిగనూరు, నందవరం, గోనెగండ్ల మండలాల కార్యదర్శులు రాజీవ్, గిడ్డయ్య, శ్రీరాములు, సీపీఐ సీనియర్ నాయకులు కేసీ జబ్బర్, దాదావలి, మాలిక్, విరుపాక్షి నాయుడు, వీరేష్, తిమ్మ గురుడు, విజయేంద్ర, ఖాజా, నరసింహులు, నాగరాజ్ పాల్గొన్నారు.

ఏఐఎస్ఏ రాష్ట్ర నూతన కార్యదర్శిగా నాగార్జున

విశాలాంధ్ర – కర్నూలు ఎడ్యుకేషన్ : విజయవాడలో జరిగిన ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్క్ షాప్‌లో ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఉంటూ విద్యా రంగ సమస్యలపై, ప్రజా సమస్య లపై పోరాటాలు చేసి గుర్తింపు తెచ్చుకున్న ఉమ్మడి జిల్లాకు చెందిన ఎస్.నాగార్జున నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఐసా కార్యక్రమంలో నూతన రాష్ట్ర కార్యదర్శి ఎస్.నాగార్జున మాట్లాడుతూ విద్యార్థి హక్కుల కోసం, సమాన విద్య కోసం, ప్రైవేటీకరణ, కాషాయికరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పట్టించు కోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను చైతన్య పరుస్తూ ఉద్యమాలను చేపడతామని తెలిపారు.

కొర్రపాటి టీచర్ రామయ్యకు ఘన నివాళులు

విశాలాంధ్ర – ఆదోని:

ఏఐటీయూసీ సీనియర్ నాయ కులు కొఠారి మిల్లులో కార్మికుల సమస్యలపై అలుపెరుగని పోరా టాలు నిర్వహించిన కీర్తిశేషులు కొర్రపాటి టీచర్ రామయ్య ఐదో వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏఐటీయూసీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమం ఏఐటీయుసీ జిల్లా సహాయ కార్యదర్శి ఓబీ నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అజయ్ బాబు మాట్లాడుతూ 1956 నుండి మృతి చెందే వరకు పార్టీ కోసం, సంఘటిత అసంఘటిత కార్మికుల సమస్యల కొరకు నిరంతరం పరితపిస్తూ పార్టీ నిర్మాణంలో భాగంగా తన జీవితం అంకితం చేసిన టీచర్ రామయ్య సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు వైటి భీమేష్, ప్రధాన కార్యదర్శి బి.వెంకన్న, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుదర్శన్, మండల కార్యదర్శి కల్లుబావి రాజు, సహాయ కార్యదర్శి లక్ష్మీనారాయణ, జిల్లా సమితి సభ్యులు సి.హుసేని ఎస్.షేక్షావలి పాల్గొన్నారు.

జాతీయలోక్ అదాలత్ 8122 కేసులు పరిష్కారం

విశాలాంధ్ర – కర్నూల్ ఎడ్యుకేషన్ : జాతీయలోక్ అదాలత్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి ఆధ్వర్యంలో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో కర్నూలు, నంద్యాల జిల్లాల్లో 8122 కేసులు పరిష్కార మయ్యాయి. శ్రీశైలం ప్రాజెక్టు భూసేకరణలో నష్టపోయిన 60 మంది రైతుల వారసులకు రూ.83,96,374 నష్టపరిహారాన్ని ఇప్పించారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ మొత్తం రెండు జిల్లాల్లో 20 బెంచీలను ఏర్పాటు చేసి, 8122 కేసులను పరిష్కరించామన్నారు. ఈ సమావేశంలో మొదటి అదనపు జిల్లా జడ్జి కమలాదేవి, ఆరవ అదనపు జిల్లా జడ్జి వాసు, సీపీఐ కోర్టు జిల్లా జడ్జి శోభా రాణి, కర్నూలు బార్ ప్రసిడెంట్ హరినాథ్ చౌదరి, శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్, రిటైర్డ్ అదనపు జిల్లా జడ్జి లక్ష్మినరసింహారెడ్డి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి మల్లేశ్వరి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సరోజనమ్మ, జూనియర్ సివిల్ జడ్జి కిరణ్ కుమార్, కోర్టుమా నిటరింగ్ సీఐ రామానాయుడు, న్యాయవాదులు పాల్గొన్నారు.